క్లుప్తంగా

మంత్రికి మహాశివరాత్రి జాగరణ ఆహ్వానం



మంత్రి హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఎమ్మెల్యే

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి మహా జాగరణకు రావాలంటూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డిలకు గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆహ్వాన పత్రికలు అందజేశారు.

శంకుస్థాపన

రామచంద్రాపురం(పటాన్‌చెరు): డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో రోడ్లను అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ పుష్ప నగేశ్ తెలిపారు. గురువారం డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. పనుల్లో నాణ్యత లోపించకుండా అధికారులు చూడాలని కోరారు. బూరుగడ్డ నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భారతీనగర్ డివిజన్ పరిధిలో గురువారం జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ శంకరయ్య పర్యటించారు. డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతుబజార్, వార్డు కార్యాలయంలో జరుగుతున్న పనులను పరిశీలించి మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.

పేదలకు అందని డబుల్ ఇళ్లు

- రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి జితేందర్
- హఫీజ్‌పేట్‌లో ప్రజా గోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి జితేందర్

హఫీజ్‌పేట్ : ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు పేదలకు ఇవ్వలేదని రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కె.జితేందర్ పేర్కొన్నారు. గురువారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్‌పేట్, కుమ్మర బస్తీలలోని 241, 242 ,243 పోలింగ్ బూత్‌లలో ప్రజాగోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణలతో పాటు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 9 ఏళ్ల పాలనలో బీఆర్‌ఎస్ పార్టీ ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. డబుల్ ఇల్లు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని ఇప్పటి వరకు ఒక్క ఇంటిని కూడా ఎవరికి కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కాయిదమ్మకుంట చెరువును అభివృద్ధిని మరిచి పోయారన్నారు. దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడి బడుగు బలహీనవర్గాలకు వివిధ సంక్షేమ పథకాలు అందిస్తుంటే, సీఎం కేసీఆర్ రాష్ట్రంలో వాటిని అడ్డుకుంటున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీని ఫాం హౌస్‌కు పరిమితం చేయాలని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీధర్‌రావు, మనోహర్, హఫీజ్‌పేట్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్, శ్రీనివాస్, కుమార్, సాయి, వరప్రసాద్, శ్రీశైలం, పవన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో సామూహిక వివాహాలు

పెళ్లిళ్ల తేదీ :మే 7.. వేదిక: జీఎంఆర్ ఫంక్షన్ హాల్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

- నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలి
- త్వరలోనే ముస్లిం, క్రిస్టియన్లకు..
- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: దాతృత్వానికి, మంచితనానికి మారుపేరుగా నిలిచిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మరో నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గ పరిధిలో సామూహిక వివాహాలు జరిపించేందుకు నిర్ణయించారు. గురువారం పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామూహిక వివాహాల కార్యక్రమ వివరాలను ఎమ్మెల్యే వెల్లడించారు. అభివృద్ధిలో ప్రభుత్వంతోపాటు ప్రజలకు సేవలు అందించడంలో భాగంగా తమ కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్ సౌజన్యంతో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మే 7వ తేదీ ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో సంప్రదాయబద్ధంగా సామూహిక వివాహాలు జరిపేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. మొదటగా హిందువుల సామూహిక వివాహాలు జరిపించిన అనంతరం, ముస్లిం, క్రిస్టియన్ల మత పెద్దలతో చర్చించి వారికి సంబంధించిన పెళ్లిళ్ల తేదీని ప్రకటిస్తామన్నారు. దీనికోసం అర్హులైన హిందువుల జంటలు తమ తమ మండలాల పరిధిలోని ఎంపీడీఓ, తహశీల్దార్ కార్యాలయాల్లో పేర్లను నమోదు చేసుకుని రశీదులు పొందాలని సూచించారు. వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం తరఫున కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వర్తింప చేస్తామన్నారు.

మహా శివరాత్రి.. మహా జాగరణ

- పటాన్‌చెరు మైత్రిలో మినీ కైలాసం
- 50 అడుగుల భారీ శివలింగం.. ధ్యానముద్రలో 15 అడుగుల శివుడు

పటాన్‌చెరు: మహాశివరాత్రిని పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలో మొట్టమొదటిసారిగా మహా జాగరణ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కార్యక్రమ వివరాలను వెల్లడించారు. పరమశివుడి నివాసమైన కైలాసగిరిని మరిపించేలా పర్వతాలు, 50 అడుగుల శివలింగం, 15 అడుగుల ధ్యానముద్ర శివుడి విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రముఖ సినీ ఆర్ట్ డైరెక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి వేద బ్రాహ్మణులచే మహన్యాస అభిషేకం, పల్లకీ ఊరేగింపు, పార్వతీ పరమేశ్వరుల కల్యాణం, అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రముఖ సినీ గాయకులు వందేమాతరం శ్రీనివాస్, ఎస్పీ చరణ్, సునీత ,సుమ కనకాల, బిత్తిరి సత్తి, తదితర కళాకారులతో సంగీత విభావరి నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా సీటింగ్ సదుపాయం, మంచినీరు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల వాహనాల కోసం సాకి చెరువు కట్ట, ప్రభుత్వ ఆస్పత్రి, బ్లాక్ ఆఫీస్, రహదారి బంగ్లా తదితర ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

హెచ్‌సీయూలో సింపోజియం ప్రారంభం

రాయదుర్గం: స్థానిక సవాళ్లను స్వీకరించి ప్రపంచ నాయకత్వాన్ని సాధించాలని సీఎస్‌ఐఆర్ డైరెక్టర్ జనరల్ ఎన్ కలైసెల్వి పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూలో నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఇండియా హైదరాబాద్ చాప్టర్, అకాడమీ ఫర్ సైన్స్ టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్, హెచ్‌సీయూలోని స్కూల్ ఆఫ్ ఫిజిక్స్ ఆధ్వర్యంలో డాక్టర్ జాకీర్ హుస్సేన్ లెక్చర్ హాల్ కాంప్లెక్స్‌లో 'ఎలక్ట్రానిక్స్ ఫర్ సెల్ఫ్ రిలయన్స్' అనే అంశంపై రెండురోజుల సింపోజియం ప్రారంభించారు. భారతదేశంలోని వివిధ సీఎస్‌ఐఆర్ ల్యాబ్‌ల ప్రధాన విజయాలను ఆమె వివరించారు. ఐఐటీ న్యూఢిల్లీ మాజీ డైరెక్టర్ పిళ్లే చైర్ ప్రొఫెసర్ వి రాంగోపాల్‌రావు మాట్లాడుతూ విద్యాసంస్థల్లో వినూత్న సాంకేతికతల పర్యావరణ వ్యవస్థను స్థాపించడం, విద్యారంగంలో స్టార్టప్‌లను ఏర్పాటు చేయడం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

గచ్చిబౌలి: సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొండాపూర్ ఏరియా ఆస్పత్రిలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు ఆస్పత్రి ఆవరణలో శిబిరం ప్రారంభమవుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లకు చెందిన ఔత్సాహిక రక్తదాతలు రక్తదానం చేయాలని కోరారు. శేరిలింగంపల్లిలో మూడు రోజులపాటు కేసీఆర్ జన్మదిన వేడుకలను ప్రత్యేక సంబరాలుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు.

గీతంలో ఆటో షో

పటాన్‌చెరు టౌన్: రుద్రారంలోని గీతం విశ్వ విద్యాలయంలో గురువారం నిర్వహించిన ఆటో షో - 2023 ఆకట్టుకుంది. కొరియోగ్రాఫర్ ఆర్యన్ శర్మ (కింగ్స్ యునైటెడ్ ఇండియా) డ్యాన్స్ విద్యార్థుల్లో ఉత్సాహం నింపింది. ఈ సందర్భంగా ప్రదర్శించిన షార్ట్ ఫిల్మ్ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసింది. ఆడీ, బీఎండబ్ల్యూ, ఇసూజు, కియా వంటి అత్యాధునిక, ఖరీదైన కార్లు, బీఎండబ్ల్యూ, సుజుకీ ఇంట్రీడర్, హార్లీ డేవిడ్సన్, సీబీ జెడ్, కవాసాకి బైక్‌లు ప్రాంగణంలో సందడి చేశాయి.

యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు కష్టం

రాయదుర్గం: విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాలు ఉన్న భారతదేశంలో యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేయడం చాలా కష్టమైన పని అని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా మాజీ వైస్‌చాన్స్‌లర్, అలీఘర్ ముస్లిమ్ యూనివర్సిటీ న్యాయ విభాగం ప్రొఫెసర్ ఫైజాన్ ముస్తఫా అన్నారు. ఉర్దూ విశ్వవిద్యాలయంలోని మహిళా విద్యా విభాగం(డీడబ్ల్యూఈ) ఆధ్వర్యంలో సుగ్రా హుమాయున్ మీర్జా స్మారక ఉపన్యాస కార్యక్రమాన్ని గురువారం 'భారత రాజ్యాంగం, లింగ సమానత్వం, యూనిఫామ్ సివిల్ కోడ్' అనే అంశంపై వీసీ ప్రొ.ఐనుల్ హసన్ అధ్యక్షతన నిర్వహించారు. గతంలో మహిళలు విద్య అభ్యసించడం చాలా కష్టమైన పని అని, హుమాయున్ మీర్జా బాలికలు, మహిళలను విద్యలో ప్రోత్సహించారన్నారు. ఉర్దూ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్‌హసన్ మాట్లాడుతూ బాలికలు, మహిళల విద్యా కార్యక్రమాలకు ఉర్దూ విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఈ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ హెడ్ డాక్టర్ అమీనాతహసీన్, సఫ్దరియా బాలికల ఉన్నత పాఠశాల కార్యదర్శి, కోఆర్డినేటర్ హుమాయున్ అలీ మీర్జా ప్రసంగించారు. అనంతరం సుగ్రా హుమాయున్ మీర్జా జీవితంపై డాక్యుమెంటరీని ప్రదర్శించారు.

నాలా విస్తరణతో ముంపు సమస్యకు చెక్

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ



ఈర్ల చెరువు వద్ద నాలా విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

హఫీజ్‌పేట్ : హఫీజ్‌పేట్, మియాపూర్ డివిజన్ల పరిధిలో ఎస్‌ఆర్‌డీపీ కింద చేపడుతున్న నాలా విస్తరణతో ముంపు సమస్య పరిష్కారం అవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ పేర్కొన్నారు. గురువారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఈర్ల చెరువు నుంచి దీప్తి శ్రీనగర్ జాతీయ రహదారి వరకు చేపట్టిన నాలా విస్తరణ పనులను జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.15.88 కోట్లతో 2.4 కిలోమీటర్ల మేర నాలా విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు . పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి పనులలో పురోగతి సాధించాలన్నారు. కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు గౌతమ్ గౌడ్, నాయకులు ఉమామహేశ్వరావు, నాగేశ్వరరావు, మోహన్, సురేందర్, ప్రదీప్, ఫణీంద్ర, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గచ్చిబౌలి: మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గచ్చిబౌలి ఏఈ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు హిల్‌రిడ్జ్ విల్లాస్, హిల్‌రిడ్జ్ అపార్ట్‌మెంట్స్, ఎల్లా హోటల్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శాంతి సరోవర్, ఎస్ఎంఆర్ అపార్ట్‌మెంట్స్, జీపీఆర్ఏ క్వార్టర్స్ తదితర ప్రాంతాలలో విద్యుత్ ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫరాలో అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

చందానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

హఫీజ్‌పేట్ : చందానగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు ప్రక్రియలో భాగంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజేందర్ పేర్కొన్నారు.

- మైత్రీనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ల్యాండ్ మార్క్ రెసిడెన్సీ, ఆర్టీసీ కాలనీ, జెనిసిస్ స్కూల్, తులసిరాం చాంబర్స్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజేందర్ తెలిపారు.

మయూరినగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

మియాపూర్ : మయూరినగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీనగర్, మయూరినగర్ ఫీడర్ల పరిధిలో ..ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఏరియా, దోవా కాలనీ, ఎస్ఎంఆర్ వినయ్ సిటీ, రత్నదీప్ సూపర్ మార్కెట్, నరేన్ గార్డెన్, అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మయూరినగర్ ఫీడర్ పరిధిలోని మయూరినగర్, ఎస్‌బీఐ బ్యాంక్ ఏరియా, ఓల్డేజ్ హోం ఎదురుగా విద్యుత్ ఉండదని ఏఈ హరిసింగ్ తెలిపారు.

మియాపూర్‌లో..

మియాపూర్: మియాపూర్‌లోని ఎస్‌ఆర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 నుంచి 1.30 గంటల వరకు మియాపూర్ మెయిన్ రోడ్డు, ఫ్రెండ్స్ కాలనీ, ఎస్‌ఆర్ ఎస్టేట్, లిటిల్ రాక్ అపార్ట్‌మెంట్, అలాగే ఎస్ రాజ్ ఫీడర్ పరిధిలో ..11.30 గంటల నుండి 2గంటల వరకు ఆర్‌వీ నిర్మన్ అపార్ట్‌మెంట్, నీలిమ గ్రీన్స్, రాధామాధవ్ అపార్ట్‌మెంట్, లా గార్డెనీయ అపార్ట్‌మెంట్, అదేవిధంగా 3 గంటల నుండి 4 గంటల వరకు మియాపూర్‌లోని నీలిమ గ్రీన్స్ ఫీడర్ పరిధిలోని ప్రగతి ఎన్‌క్లేవ్, వీడియో కాలనీ, ఎఫ్‌సిఐ కాలనీ, 4 గంటల నుండి 5.30 గంటల వరకు ఈ సేవా ఫీడర్ పరిధిలో గల మియాపూర్ విలేజ్, మియాపూర్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్, పొట్లపల్లి అపార్ట్‌మెంట్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు.

నల్లగండ్ల 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ..

శేరిలింగంపల్లి: ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సాహితి స్కూల్, హుడా లేఅవుట్, నల్లగండ్ల ప్రాంతంలో విద్యుత్ ఉండదని ఏఈ ఉమారాణి తెలిపారు

ఎపిస్టమ్ గ్లోబల్ ఫీడర్ పరిధిలో..

మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాంరెడ్డి లేఅవుట్, హుడా లేఅవుట్, నల్లగండ్ల ప్రాంతం, సాధనా స్కూల్ వెనుక వైపు ప్రాంతంలో విద్యుత్ ఉండదు.

చందానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చందానగర్ హుడా, చందానగర్ మెయిన్‌రోడ్డు, గంగారం, శాంతినగర్, శివాజీనగర్, సాయిబాబా ఆలయం, చందానగర్ మార్కెట్, తారానగర్ మార్కెట్, హుడా ట్రేడ్ సెంటర్, లింగంపల్లి టౌన్, విలేజ్, మైత్రినగర్, రామాలయం, రవివిహార్ కాలనీ, ఇంజనీరింగ్ ఎన్‌క్లేవ్, పోలీస్ క్వార్టర్స్, తారానగర్ విలేజ్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని ఆమె వివరించారు.

మౌలిక వసతుల కల్పనలో ఎమ్మెల్యే విఫలం

బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి: శేరిలింగంపల్లిలో కనీసం మౌలిక వసతులు కల్పించడంలో ఎమ్మెల్యే గాంధీ పూర్తిగా విఫలమయ్యారని బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్ అన్నారు. గురువారం శ్రీరామనగర్ కాలనీ శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్ హయాంలో శ్రీరామ్‌నగర్ కాలనీ ఇళ్ల స్థలాలకు జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ అధికారులతో మాట్లాడి పట్టాలను ఇప్పించడం, 120 అడుగుల రోడ్డు విస్తరణ చేయించగా ఇప్పటి వరకు గాంధీ పూర్తి చేయలేదని విమర్శించారు. ఒక రూపాయికి నల్లా కనెక్షన్ అని చెప్పి వేల రూపాయల బిల్లులు వసూలు చేశారని, స్థలాల సుందరీకరణ పేరుతో చెరువుల కబ్జాకు పాల్పడటం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. భారత్‌ను శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ప్రతి కార్యకర్త కేసీఆర్ అవినీతిని ఇంటింటికీ తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎల్లేష్, రాజు శెట్టి, కాంచనకృష్ణ, అనంతరెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



జన్మదిన
శుభాకాంక్షలు
అలుపెరుగని ఉద్యమనేత, బంగారు తెలంగాణ నిర్మాత
మాకు మార్గదర్శి, మన ప్రియతమ ముఖ్యమంత్రి
శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారికి
హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ ఆరెకపూడి గాంధీ గారు
ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి
శ్రీ షేక్ హమీద్ పటేల్ కొండాపూర్ (104) డివిజన్ కార్పొరేటర్
శ్రీ రాగం నాగేందర్ యాదవ్ శేరిలింగంపల్లి (106) డివిజన్ కార్పొరేటర్
శ్రీ వి.జగదీశ్వర్ గౌడ్ మాదాపూర్ (107) డివిజన్ కార్పొరేటర్
శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ మియాపూర్ (108) డివిజన్ కార్పొరేటర్
శ్రీమతి వి.పూజిత జగదీశ్వర్‌గౌడ్ హఫీజ్‌పేట్ (109) డివిజన్ కార్పొరేటర్
శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి చందానగర్ (110) డివిజన్ కార్పొరేటర్
శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి భరత్‌నగర్ (111) డివిజన్ కార్పొరేటర్
శ్రీ జూపల్లి సత్యనారాయణ కూకట్‌పల్లి (121) డివిజన్ కార్పొరేటర్
శ్రీమతి యం.రోజాదేవి రంగారావు వివేకానందనగర్ (122) డివిజన్ కార్పొరేటర్
శ్రీ నార్నే శ్రీనివాసరావు హైదర్‌నగర్ (123) డివిజన్ కార్పొరేటర్
శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆల్విన్ కాలనీ (124) డివిజన్ కార్పొరేటర్
శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా గచ్చిబౌలి (105) డివిజన్ మాజీ కార్పొరేటర్
Best wishes from.....
CONCRETE INFRA
BEYOND TODAY
Concrete Infra Projects India LLP
HYDERABAD

క్లుప్తంగా

మంత్రికి మహాశివరాత్రి జాగరణ ఆహ్వానం



మంత్రి హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఎమ్మెల్యే

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి మహా జాగరణకు రావాలంటూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డిలకు గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆహ్వాన పత్రికలు అందజేశారు.

శంకుస్థాపన

రామచంద్రాపురం(పటాన్‌చెరు): డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో రోడ్లను అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ పుష్ప నగేశ్ తెలిపారు. గురువారం డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. పనుల్లో నాణ్యత లోపించకుండా అధికారులు చూడాలని కోరారు. బూరుగడ్డ నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భారతీనగర్ డివిజన్ పరిధిలో గురువారం జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ శంకరయ్య పర్యటించారు. డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతుబజార్, వార్డు కార్యాలయంలో జరుగుతున్న పనులను పరిశీలించి మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.

పేదలకు అందని డబుల్ ఇళ్లు

- రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి జితేందర్
- హఫీజ్‌పేట్‌లో ప్రజా గోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్

హఫీజ్‌పేట్ : ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు పేదలకు ఇవ్వలేదని రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కె.జితేందర్ పేర్కొన్నారు. గురువారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్‌పేట్, కుమ్మర బస్తీలలోని 241, 242 ,243 పోలింగ్ బూత్‌లలో ప్రజాగోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రంగారెడ్డి



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి జితేందర్

అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణలతో పాటు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 9 ఏళ్ల పాలనలో బీఆర్‌ఎస్ పార్టీ ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. డబుల్ ఇల్లు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని ఇప్పటి వరకు ఒక్క ఇంటిని కూడా ఎవరికి కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కాయిదమ్మకుంట చెరువును అభివృద్ధిని మరిచిపోయారన్నారు. దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడి బడుగు బలహీనవర్గాలకు వివిధ సంక్షేమ పథకాలు అందిస్తుంటే, సీఎం కేసీఆర్ రాష్ట్రంలో వాటిని అడ్డుకుంటున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీని ఫాం హౌస్‌కు పరిమితం చేయాలని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీధర్‌రావు, మనోహర్, హఫీజ్‌పేట్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్, శ్రీనివాస్, కుమార్, సాయి, వరప్రసాద్, శ్రీశైలం, పవన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో సామూహిక వివాహాలు

పెళ్లిళ్ల తేదీ :మే 7.. వేదిక: జీఎంఆర్ ఫంక్షన్ హాల్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

- నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలి
- త్వరలోనే ముస్లిం, క్రిస్టియన్లకు..
- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: దాతృత్వానికి, మంచితనానికి మారుపేరుగా నిలిచిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మరో నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గ పరిధిలో సామూహిక వివాహాలు జరిపించేందుకు నిర్ణయించారు. గురువారం పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామూహిక వివాహాల కార్యక్రమ వివరాలను ఎమ్మెల్యే వెల్లడించారు. అభివృద్ధిలో ప్రభుత్వంతోపాటు ప్రజలకు సేవలు అందించడంలో భాగంగా తమ కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్ సౌజన్యంతో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మే 7వ తేదీ ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో సంప్రదాయబద్ధంగా సామూహిక వివాహాలు జరిపేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. మొదటగా హిందువుల సామూహిక వివాహాలు జరిపించిన అనంతరం, ముస్లిం, క్రిస్టియన్ల మత పెద్దలతో చర్చించి వారికి సంబంధించిన పెళ్లిళ్ల తేదీని ప్రకటిస్తామన్నారు. దీనికోసం అర్హులైన హిందువుల జంటలు తమ తమ మండలాల పరిధిలోని ఎంపీడీఓ, తహశీల్దార్ కార్యాలయాల్లో పేర్లను నమోదు చేసుకుని రశీదులు పొందాలని సూచించారు. వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం తరఫున కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వర్తింప చేస్తామన్నారు.

మహా శివరాత్రి.. మహా జాగరణ

- పటాన్‌చెరు మైత్రిలో మినీ కైలాసం
- 50 అడుగుల భారీ శివలింగం.. ధ్యానముద్రలో 15 అడుగుల శివుడు

పటాన్‌చెరు: మహాశివరాత్రిని పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలో మొట్టమొదటిసారిగా మహా జాగరణ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కార్యక్రమ వివరాలను వెల్లడించారు. పరమశివుడి నివాసమైన కైలాసగిరిని మరిపించేలా పర్వతాలు, 50 అడుగుల శివలింగం, 15 అడుగుల ధ్యానముద్ర శివుడి విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రముఖ సినీ ఆర్ట్ డైరెక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి వేద బ్రాహ్మణులచే మహన్యాస అభిషేకం, పల్లకీ ఊరేగింపు, పార్వతీ పరమేశ్వరుల కల్యాణం, అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రముఖ సినీ గాయకులు వందేమాతరం శ్రీనివాస్, ఎస్పీ చరణ్, సునీత ,సుమ కనకాల, బిత్తిరి సత్తి, తదితర కళాకారులతో సంగీత విభావరి నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా సీటింగ్ సదుపాయం, మంచినీరు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల వాహనాల కోసం సాకి చెరువు కట్ట, ప్రభుత్వ ఆస్పత్రి, బ్లాక్ ఆఫీస్, రహదారి బంగ్లా తదితర ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

హెచ్‌సీయూలో సింపోజియం ప్రారంభం

రాయదుర్గం: స్థానిక సవాళ్లను స్వీకరించి ప్రపంచ నాయకత్వాన్ని సాధించాలని సీఎస్‌ఐఆర్ డైరెక్టర్ జనరల్ ఎన్ కలైసెల్వి పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూలో నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఇండియా హైదరాబాద్ చాప్టర్, అకాడమీ ఫర్ సైన్స్ టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్, హెచ్‌సీయూలోని స్కూల్ ఆఫ్ ఫిజిక్స్ ఆధ్వర్యంలో డాక్టర్ జాకీర్ హుస్సేన్ లెక్చర్ హాల్ కాంప్లెక్స్‌లో 'ఎలక్ట్రానిక్స్ ఫర్ సెల్ఫ్ రిలయన్స్' అనే అంశంపై రెండురోజుల సింపోజియం ప్రారంభించారు. భారతదేశంలోని వివిధ సీఎస్‌ఐఆర్ ల్యాబ్‌ల ప్రధాన విజయాలను ఆమె వివరించారు. ఐఐటీ న్యూఢిల్లీ మాజీ డైరెక్టర్ పిళ్లై చైర్ ప్రొఫెసర్ వి రాంగోపాల్‌రావు మాట్లాడుతూ విద్యాసంస్థల్లో వినూత్న సాంకేతికతల పర్యావరణ వ్యవస్థను స్థాపించడం, విద్యారంగంలో స్టార్టప్‌లను ఏర్పాటు చేయడం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

గచ్చిబౌలి: సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొండాపూర్ ఏరియా ఆస్పత్రిలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు ఆస్పత్రి ఆవరణలో శిబిరం ప్రారంభమవుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లకు చెందిన ఔత్సాహిక రక్తదాతలు రక్తదానం చేయాలని కోరారు. శేరిలింగంపల్లిలో మూడు రోజులపాటు కేసీఆర్ జన్మదిన వేడుకలను ప్రత్యేక సంబరాలుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు.

గీతంలో ఆటో షో

పటాన్‌చెరు టౌన్: రుద్రారంలోని గీతం విశ్వవిద్యాలయంలో గురువారం నిర్వహించిన ఆటో షో - 2023 ఆకట్టుకుంది. కొరియోగ్రాఫర్ ఆర్యన్ శర్మ (కింగ్స్ యునైటెడ్ ఇండియా) డ్యాన్స్ విద్యార్థుల్లో ఉత్సాహం నింపింది. ఈ సందర్భంగా ప్రదర్శించిన షార్ట్ ఫిల్మ్ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసింది. ఆడీ, బీఎండబ్ల్యూ, ఇసూజు, కియా వంటి అత్యాధునిక, ఖరీదైన కార్లు, బీఎండబ్ల్యూ, సుజుకీ ఇంట్రీడర్, హార్లీ డేవిడ్సన్, సీబీ జెడ్, కవాసాకి బైక్‌లు ప్రాంగణంలో సందడి చేశాయి.

యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు కష్టం

రాయదుర్గం: విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాలు ఉన్న భారతదేశంలో యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేయడం చాలా కష్టమైన పని అని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా మాజీ వైస్‌చాన్స్‌లర్, అలీఘర్ ముస్లిమ్ యూనివర్సిటీ న్యాయ విభాగం ప్రొఫెసర్ ఫైజాన్ ముస్తఫా అన్నారు. ఉర్దూ విశ్వవిద్యాలయంలోని మహిళా విద్యా విభాగం(డీడబ్ల్యూఈ) ఆధ్వర్యంలో సుఘ్రూ హుమాయున్ మీర్జా స్మారక ఉపన్యాస కార్యక్రమాన్ని గురువారం 'భారత రాజ్యాంగం, లింగ సమానత్వం, యూనిఫామ్ సివిల్ కోడ్' అనే అంశంపై వీసీ ప్రొ.ఐనుల్ హసన్ అధ్యక్షతన నిర్వహించారు. గతంలో మహిళలు విద్య అభ్యసించడం చాలా కష్టమైన పని అని, హుమాయున్ మీర్జా బాలికలు, మహిళలను విద్యలో ప్రోత్సహించారన్నారు. ఉర్దూ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్‌హసన్ మాట్లాడుతూ బాలికలు, మహిళల విద్యా కార్యక్రమాలకు ఉర్దూ విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఈ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ హెడ్ డాక్టర్ అమీనాతహసీన్, సఫ్దరియా బాలికల ఉన్నత పాఠశాల కార్యదర్శి, కోఆర్డినేటర్ హుమాయున్ అలీ మీర్జా ప్రసంగించారు. అనంతరం సుఘ్రూ హుమాయున్ మీర్జా జీవితంపై డాక్యుమెంటరీని ప్రదర్శించారు.

నాలా విస్తరణతో ముంపు సమస్యకు చెక్

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ



ఈర్ల చెరువు వద్ద నాలా విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

హఫీజ్‌పేట్ : హఫీజ్‌పేట్, మియాపూర్ డివిజన్ల పరిధిలో ఎస్‌ఆర్‌డీపీ కింద చేపడుతున్న నాలా విస్తరణతో ముంపు సమస్య పరిష్కారం అవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ పేర్కొన్నారు. గురువారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఈర్ల చెరువు నుంచి దీప్తి శ్రీనగర్ జాతీయ రహదారి వరకు చేపట్టిన నాలా విస్తరణ పనులను జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.15.88 కోట్లతో 2.4 కిలోమీటర్ల మేర నాలా విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు . పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి పనులలో పురోగతి సాధించాలన్నారు. కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు గౌతమ్ గౌడ్, నాయకులు ఉమామహేశ్వరావు, నాగేశ్వరరావు, మోహన్, సురేందర్, ప్రదీప్, ఫణీంద్ర, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గచ్చిబౌలి: మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గచ్చిబౌలి ఏఈ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు హిల్‌రిడ్జ్ విల్లాస్, హిల్‌రిడ్జ్ అపార్ట్‌మెంట్స్, ఎల్లా హోటల్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శాంతి సరోవర్, ఎస్‌ఎంఆర్ అపార్ట్‌మెంట్స్, జీపీఆర్‌ఏ క్వార్టర్స్ తదితర ప్రాంతాలలో విద్యుత్ ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫరాలో అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

చందానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

హఫీజ్‌పేట్ : చందానగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు ప్రక్రియలో భాగంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజేందర్ పేర్కొన్నారు.

◆ మైత్రీనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ల్యాండ్ మార్క్ రెసిడెన్సీ, ఆర్టీసీ కాలనీ, జెనిసిస్ స్కూల్, తులసిరాం చాంబర్స్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజేందర్ తెలిపారు.

మయూరినగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

మియాపూర్ : మయూరినగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీనగర్, మయూరినగర్ ఫీడర్ల పరిధిలో ..ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఏరియా, డోవా కాలనీ, ఎస్‌ఎంఆర్ వినయ్ సిటీ, రత్నదీప్ సూపర్ మార్కెట్, నరేన్ గార్డెన్, అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మయూరినగర్ ఫీడర్ పరిధిలోని మయూరినగర్, ఎస్‌బీఐ బ్యాంక్ ఏరియా, ఓల్డేజ్ హోం ఎదురుగా విద్యుత్ ఉండదని ఏఈ హరిసింగ్ తెలిపారు.

మియాపూర్‌లో..

మియాపూర్: మియాపూర్‌లోని ఎస్‌ఆర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 నుంచి 1.30 గంటల వరకు మియాపూర్ మెయిన్ రోడ్డు, ఫ్రెండ్స్ కాలనీ, ఎస్‌ఆర్ ఎస్టేట్, లిటిల్ రాక్ అపార్ట్‌మెంట్, అలాగే ఎస్ రాజ్ ఫీడర్ పరిధిలో ..11.30 గంటల నుండి 2గంటల వరకు ఆర్‌వీ నిర్మన్ అపార్ట్‌మెంట్, నీలిమ గ్రీన్స్, రాధామాధవ్ అపార్ట్‌మెంట్, లా గార్డెనీయ అపార్ట్‌మెంట్, అదేవిధంగా 3 గంటల నుండి 4 గంటల వరకు మియాపూర్‌లోని నీలిమ గ్రీన్స్ ఫీడర్ పరిధిలోని ప్రగతి ఎన్‌క్లేవ్, వీడియో కాలనీ, ఎఫ్‌సీఐ కాలనీ, 4 గంటల నుండి 5.30 గంటల వరకు ఈ సేవా ఫీడర్ పరిధిలో గల మియాపూర్ విలేజ్, మియాపూర్ టెలిఫోన్ ఎక్స్చేంజ్, పాట్లపల్లి అపార్ట్‌మెంట్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు.

నల్లగండ్ల 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ..

శేరిలింగంపల్లి: ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సాహితి స్కూల్, హుడా లేఅవుట్, నల్లగండ్ల ప్రాంతంలో విద్యుత్ ఉండదని ఏఈ ఉమారాణి తెలిపారు

ఎపిస్టమ్ గ్లోబల్ ఫీడర్ పరిధిలో..

మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాంరెడ్డి లేఅవుట్, హుడా లేఅవుట్, నల్లగండ్ల ప్రాంతం, సాధనా స్కూల్ వెనుక వైపు ప్రాంతంలో విద్యుత్ ఉండదు.

చందానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చందానగర్ హుడా, చందానగర్ మెయిన్‌రోడ్డు, గంగారం, శాంతినగర్, శివాజీనగర్, సాయిబాబా ఆలయం, చందానగర్ మార్కెట్, తారానగర్ మార్కెట్, హుడా ట్రేడ్ సెంటర్, లింగంపల్లి టౌన్, విలేజ్, మైత్రినగర్, రామాలయం, రవివిహార్ కాలనీ, ఇంజనీరింగ్ ఎన్‌క్లేవ్, పోలీస్ క్వార్టర్స్, తారానగర్ విలేజ్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని ఆమె వివరించారు.

మౌలిక వసతుల కల్పనలో ఎమ్మెల్యే విఫలం

బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి: శేరిలింగంపల్లిలో కనీసం మౌలిక వసతులు కల్పించడంలో ఎమ్మెల్యే గాంధీ పూర్తిగా విఫలమయ్యారని బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్ అన్నారు. గురువారం శ్రీరామనగర్ కాలనీ శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్ హయాంలో శ్రీరామ్‌నగర్ కాలనీ ఇళ్ల స్థలాలకు జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ అధికారులతో మాట్లాడి పట్టాలను ఇప్పించడం, 120 అడుగుల రోడ్డు విస్తరణ చేయించగా ఇప్పటి వరకు గాంధీ పూర్తి చేయలేదని విమర్శించారు. ఒక రూపాయికి నల్లా కనెక్షన్ అని చెప్పి వేల రూపాయల బిల్లులు వసూలు చేశారని, స్థలాల సుందరీకరణ పేరుతో చెరువుల కబ్జాకు పాల్పడటం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. భారత్‌ను శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ప్రతి కార్యకర్త కేసీఆర్ అవినీతిని ఇంటింటికీ తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎల్లేష్, రాజుశెట్టి, కాంచనకృష్ణ, అనంతరెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్



జన్మదిన
శుభాకాంక్షలు
అలుపెరుగని ఉద్యమనేత, బంగారు తెలంగాణ నిర్మాత
మాకు మార్గదర్శి, మన ప్రియతమ ముఖ్యమంత్రి
శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారికి
హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ ఆరెకపూడి గాంధీ గారు
ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి
శ్రీ షేక్ హమీద్ పటేల్ కొండాపూర్ (104) డివిజన్ కార్పోరేటర్
శ్రీ రాగం నాగేందర్ యాదవ్ శేరిలింగంపల్లి (106) డివిజన్ కార్పోరేటర్
శ్రీ వి.జగదీశ్వర్ గౌడ్ మాదాపూర్ (107) డివిజన్ కార్పోరేటర్
శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ మియాపూర్ (108) డివిజన్ కార్పోరేటర్
శ్రీమతి వి.పూజిత జగదీశ్వర్‌గౌడ్ హఫీజ్‌పేట్ (109) డివిజన్ కార్పోరేటర్
శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి చందానగర్ (110) డివిజన్ కార్పోరేటర్
శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి భరత్‌నగర్ (111) డివిజన్ కార్పోరేటర్
శ్రీ జూపల్లి సత్యనారాయణ కూకట్‌పల్లి (121) డివిజన్ కార్పోరేటర్
శ్రీమతి యం.రోజాదేవి రంగారావు వివేకానందనగర్ (122) డివిజన్ కార్పోరేటర్
శ్రీ నార్నే శ్రీనివాసరావు హైదర్‌నగర్ (123) డివిజన్ కార్పోరేటర్
శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆల్విన్ కాలనీ (124) డివిజన్ కార్పోరేటర్
శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా గచ్చిబౌలి (105) డివిజన్ మాజీ కార్పోరేటర్
Best wishes from.....
CONCRETE INFRA
BEYOND TODAY
Concrete Infra Projects India LLP
HYDERABAD